01ATP26_01ATP26.qxd  26-04-2023  PM 11:50  Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 27 ఏప్రిల్ 2023 పేజీలు : 04


# ప్రపంచాన్ని మార్చాలంటే చదువొక్కటే ఆయుధమని నెల్సన్‌మండేలా అన్నారు

**- జగనన్న కూడ అదే ఆలోచనతో రాష్ట్ర స్థితిని,గతిని మార్చేలా ముందుకెలుతున్నారు - జొన్నలగడ్డ పద్మావతి**



**బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ప్రపంచాన్ని మార్చాలంటే చదువొక్కటే ఆయుధమని నెల్సన్ మండేలా అన్నారు.ఈ రోజు జగనన్నకూడ అదే ఆలోచనతో రాష్ట్ర స్థితిని,గతిని మార్చే లా ముందుకెళుతు న్నారని శింగనమల నియోజ కవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.బుధవారం నార్పల మండలంలో వసతి దీవెన కార్యక్రమ ంలోని బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు అందరికి చదువుకోలేని పరిస్థితి ఉంటుంది జగనన్న పాలనలో ఎలాంటి ఢోకాలేదు,విద్య అంటే ప్రతి పేదవాడికి దక్కేలా చేశారు.కార్పొరేట్ విద్యను కామన్ మ్యాన్ కాళ్ళ దగ్గరకు తీసుకొచ్చిన చరిత్రకారుడు మన జగనన్న. విద్యారంగంలో అనేక సంస్కరణలు జగనన్న తీసుకొచ్చారు అనేక పథకా లు ప్రవేశపెట్టారు.గతంలో శింగనమల నియోజ కవర్గం లో కరువు ఉండేది ఇపుడు మన ప్రభుత్వంలో సమృద్ధి గా వర్షాలు, చెరువులు నిండాయి లాభసాటి వ్యవసాయం చూస్తున్నాం ఇవన్నీ కేవలం నాలుగేళ్ళ పాలనలోనే అభివృద్ధి అంటే ఎత్తైన బిల్డింగ్‌లు కాదు పేదల కళ్ళలో ఆనందం అన్నారు.జగనన్న ఒక్క శింగనమల నియోజకవర్గానికే వివిధ పథకాల ద్వారా రూ.1400 కోట్లు ఆర్థిక ప్రయోజనాలు కల్పించారు. ఇవే కాకుండ రూ.320 కోట్లు శింగనమల నియోజకవర్గం అభివృద్ధికి కేటా యించారు. ఇటీవల శింగనమలలో పాదయాత్ర జరిగింది యువగళం కాదు అది గందరగోళం అందులో లోకేష్ నాకు వచ్చిన మెజార్టీ ఓట్లకు తేడా తెలీయకుండా మాట్లాడాడు పార్టీ ఇయర్స్ ఇండ్రస్ట్రీ అని చెపుకునే మీ బాబుకు కూడా ఎప్పుడూ ఇన్ని ఓట్లు రాలేదు.జగనన్న ఫోటోతో మేంగెలిచాం సెల్ఫీ ఛాలెంజ్ అంటున్నారు అది సెల్ఫ్‌గోల్ మీకు మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కనపడలేదా మీ బాబు హయాంలో ఒక్కసారి అయానా శింగనమల చెరువు నిండిందా ఇపుడు నాలుగేళ్ళుగా నిండే ఉంది ఆ చెరువు పక్కన సెల్ఫీ ఎందుకు తీసుకోలేదు. చంద్రబాబు మీరు ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసినా జగనన్న వెంట జనం ఉన్నారు.ఆ జనం రాబోయే ఎన్నికల్లో అన్ననే గెలిపిస్తారు.జగనన్న వచ్చే ఎన్నికల కోసం ఆలోచించే రాజకీయ నాయకుడు కాదు భవిష్యత్ తరాలకోసం ఆలోచించే ప్రజా నాయకుడు మేం మళ్ళీ చెబు తున్నాం,వైనాట్ 175 మీరు ఎంతమంది వచ్చినా డోంట్‌కేర్, సింహం సిం గిల్‌గానే వస్తుంది,2019లో హిస్టరీ క్రియేట్‌చేశాం.2024లో హిస్టరీ రిపీట్ చేస్తాం. అన్నా మా నియోజకవర్గనికి సంబంధించిన చిన్న సమస్యలు ఉన్నాయి కొన్ని మండ లాలకు గండికోట లిఫ్ట్ ప్రాజెక్టు నుండి నీటిని అందించే కార్యక్రమా న్ని త్వరగా పూర్తిచేయాలని కోరు చున్నాం.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని ఇవ్వాలి,నార్పల బాలికల ఉన్నత పాఠశాలకుకూడా రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరుచు న్నాం.మా శింగనమల నియోజక వర్గంలో మళ్ళీ కూడ తిరగబోయేది ఫ్యానేనని మీకు మాట ఇస్తున్నాను.

# నార్పలలో సిఎం సభ

# గ్రాండ్ సక్సెస్

**-సభలో విద్యార్థుల నుండి అనూహ్యస్పందన**
**-మహిళల నుండి నీరాజనాలు**
**-రోడ్డుకు ఇరువైపులా జనమే జనం**



అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అనంతపురం జిల్లా పర్యటన భారీ సక్సెస్ అయింది. విద్యార్థుల నుండి అనూహ్య స్పందన లభించింది. సిఎంను చూసేందుకు సామాన్యజనం ఎగబడ్డారు. రోడ్డుకు ఇరువైపులా సిఎంకు పెద్దఎత్తున చేతులెత్తి అభివాదం ఎక్కడ చూసినా తెలపడం విశేషం. జనం నుండి వచ్చిన స్పందనతో వైసిపి నాయకుల్లో ఆనందం వ్యక్తమైంది. నార్పల సభ ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్తమార్పుకు శ్రీకారం చుట్టారు. ఇన్నాళ్ళు తమకు అపాయింట్‌మెంట్లు ఇవ్వడంలేదని సిఎంను కలుసుకోవాలంటే గగనంగా వుందని ప్రజాప్రతినిధులు మొదలు జిల్లా స్థాయి నాయకుల వరకు లోలోపల అసంతృప్తితో వుండేవారు. వారి అసంతృప్తిని పారద్రోలేవిధంగా నార్పల హెలిప్యాడ్ వద్ద దాదాపు రెండు గంటల పాటు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, అధ్యక్షులను, మండల స్థాయి నాయకులను విడివిడిగా కలుసుకుని వారిని ఆప్యాయంగా పలకరించడం వారి విజ్ఞప్తులు స్వీకరించడం విశేషంగా చెప్పవచ్చు. ఇది సిఎం జగన్‌లో వచ్చిన కొత్తమార్పు అని వైసిపి నాయకులు కూడా ఆనందంతో వున్నారు. ఎల్-1, ఎల్-2 పేరుతో ముందుగానే పాసులు ఇచ్చినట్లు తెలిసింది. ఎల్-1 కింద ప్రజాప్రతినిధులకు, ఎల్-2 కింద ద్వితీయశ్రేణి నాయకులకు పాసులు ఇచ్చి వారు సిఎంను కలుసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా జగనన్న వసతిదీవెన పేరుతో దాదాపు 913 కోట్ల రూపాయలు రాష్ట్రంలోని విద్యార్థుల తల్లి దండ్రుల ఖాతాల్లో డబ్బులు పడేవిధంగా నార్పల సభలో బటన్ నొక్కి సిఎం డబ్బును మంజూరు చేశారు. ఏడాదికి ఐటిఐ విద్యార్థులకు 10 వేల చొప్పు, పాలిటెక్నిక్ విద్యార్థులకు 15 వేల రూపాయల చొప్పున డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున జగనన్న వసతిదీవెన కార్యక్రమం కింద సభ ద్వారా డబ్బులు వారి ఖాతాలకు జమ చేశారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో ఏర్పాటు చేసిన జగనన్న వసతిదీవెన సభకు వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జిల్లా అధికారయంత్రాంగం సభకు తరలించింది. శింగనమల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి సామాన్యప్రజలు, వైసిపి అభిమానులు, నాయకులు సభకు పెద్దఎత్తున తరలివచ్చారు. సిఎం సభను విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రా ష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యం లో జనసమీకరణ జరిగింది. ఈ నేపథ్యంలో నార్పలలో ఏర్పాటుచేసిన సభ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కిక్కిరిసిపోయింది. సిఎం ప్రసంగాన్ని వినేందుకు, సిఎంను చూసేందుకు వచ్చిన వైసిపి నాయకులు, అభిమానులు, సామాన్యప్రజలు పెద్దఎత్తున సభ బయట, రోడ్లకు ఇరువైపులా వుండిపోవాల్సి వచ్చింది. నార్పల సభలో సిఎం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యావ్యవస్థలో సంస్కరణలు చేపట్టిన విషయాన్ని విద్యార్థుల అభ్యున్నతి కోసం వైసిపి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను సిఎం వివరిస్తున్న సమయంలో పలుమార్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభించింది. నాడు - నేడు కింద స్కూళ్ల అభివృద్ధి, విద్యార్థులకు వివిధ రకాల వస్తువుల పంపిణీ, అమ్మఒడి తదితర పథకాల కింద వారి ఖాతాలకు డబ్బులు జమ చేయడం తదితర విషయాలు సిఎం తెలిపినప్పుడు విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. ఇదే సమయంలో నార్పలలో ఊరి బయట ఏర్పాటు మిగతా 3 లో




సభలో సిఎం జగన్ వసతిదీవెన పథకం కింద బటన్ నొక్కి తల్లిదండ్రుల ఖాతాల్లోకి డబ్బులు వేస్తున్న దృశ్యం, చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు




సిఎం జగన్‌కు మెమొంటో అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం...ఘనంగా వీడ్కోలు







ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,ఎమ్మెల్యేలు దుదుద్దకుంట శ్రీధర్‌రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

అనంతపురంజిల్లా నార్పల మండలంలో నిర్వహించే జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు బుధవారం జిల్లా కలెక్టర్, ఎస్‌పిలతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం, ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి ఉదయం 10:06 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకోగా, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భగనులు, గ్రామ సచివాయాల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తిప్పేస్వామి, సిద్ధారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలోని నార్పల మండలంలో నిర్వహించే జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి మిగతా 3 లో



ముఖ్యమంత్రికి నందివిగ్రహం జ్ఞాపికను అందించి వీడ్కోలు పలుకుతున్న ఉమ్మడి జిల్లాల కలెక్టర్‌లు పి.అరుణ్‌బాబు, గౌతమిలు

# ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదల

## రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాకు IIవ స్థానం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల అయినట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్ఐవో సురేష్‌బాబు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 25,249 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 14,504 మంది పాస్ కావడంతో 57 శాతం ఉత్తీర్ణత సాధిఢంచారు. రాష్ట్రంలో 11వ స్థానం వచ్చింది. అలాగే రెండవ సంవత్సరం పరీక్షలకు 25,126 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 16,943 మంది పాస్ కావడంతో 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో 11వ స్థానం వచ్చింది. వచ్చే ఎడాది ఫలితాలు పెంపు కోసం ప్రణాళికలు రూపొందిస్తామని ఆర్ఐవో తెలిపారు.

**24 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు** : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు గురువారం నుంచి మే 3 వరకు పరీక్షల ఫీజు చెల్లించవచ్చునని ఆర్ఐవో తెలిపారు. మే 24 నుంచి జూన్ 1 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. జూన్ 5 నుంచి 9 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాబోయే రోజుల్లో చంద్రబాబును నమ్మొద్దండి

**- ఇంకా ఎక్కువ అపద్దాలు, మోసపూరిత మాటలతో ముందుకొస్తాడు..**
**- మీ జగనన్న వల్ల మీ ఇంట్లో మేలు జరిగిందా లేదా ఆలోచించండి**
**- మంచి జరిగితే మీరే సైనికుల్లా నా వెంట నడవండి**
**- మీ అందరి తోడు జగనన్నే కావాలి**
**- ప్రతి విద్యార్థి సత్యనాదెండ్ల కావాలి**
**- మంచి డిగ్రీలు మీ చేతిలోకి తీసుకుంటే ప్రపంచం మీ చుట్టూ తిరుగుతుంది**
**- నార్పల సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు పిలుపు**
**- వసతి దీవెన కింద బటన్ నొక్కి నిధులు మంజూరు చేసిన సిఎం**



హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో**

నా ధైర్యం మీరే.. నా ఆత్మ విశ్వాసం మీరే.. నా నమ్మకం మీరే.. మీ అందరి తోడు జగనన్నే కావాలి, మీ ఇంట్లో జగనన్న వల్ల వైసీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందో లేదా చూడండి. మంచి జరిగిందని నమ్మితే.. మీరే సైనికులుగా నా వెంట రండి. మీ జగనన్న ఎవరినీ నమ్ముకో లేదు. ఆ దేవుడిని నమ్ము కున్నాడు..ప్రజలైన మిమ్మల్ని నమ్ముకున్నాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అబద్దాలను, మోసాలను నమ్మకండి రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని మోసపూరిత మాటలతో మీ ముందుకు వస్తాడని ఆయన ప్రజలకు హెచ్చరించారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో విద్యార్థి వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేసే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మేరుగ నాగార్జున, రాష్ట్ర విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులు పాల్గొన్న సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీరుపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పంచతంత్రంలో పులి, బంగారు కడియం కథ చెప్పి, ఆ కథలో ముసలి పులి తరహాలోనే చంద్రబాబుతీరు ఉందని ఆయన వివరించారు. క్రమం తప్పకుండా నరమాంసం తినే పులి ముసలిది అయిపోయింది. వేటాడే శక్తి, పరిగెత్తే ఓపిక పులికి పోయింది. ఉన్నచోటనే కూర్చుని నాలుగు నక్కలను పులి తోడేసుకుంది. మనుషులను ఎలా తినాలని ప్లాన్ చేసింది. బంగారు కడియం ఆశ చూపి మడుగులోకి మనుషులను దింపి చంపితినేది. దీంతో ఆ పులిని నమ్మేవారు కాదు. అయినా సరే ఆగక నేను సీనియర్ మోస్టు పులిని ఈ అడవిలో 40 ఏళ్ల ఇండస్ట్రీ అనే మాటలు చెప్పేది. నేను గతంలో నరమాంసం తినేవాన్ని ఇప్పుడు మంచోన్ని అయిపోయాను, ఇప్పుడు తినదలచుకోలేదని చెప్పేది. ఆ విధంగా ఆ పులి నమ్మించి కాస్తో కూస్తో నమ్మేవాళ్లు బంగారు కడియాల కోసం మడుగులోకి దిగితే.. మళ్లీ పులి చంపుకుని తినేది ఈ కథ ద్వారా ఆ ముసలి పులి ఎవరంటే.. టిడిపి నేత చంద్రబాబు అని కథ చెప్పి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వివరించారు. అపద్దాలు ఆడే వారిని వంచకులను వెన్నుపోటు పొడిచే వారిని మాయమాటలు చెప్పే వారిని ఎలాంటి పరిస్థితుల్లో నమ్మవద్దని, ఆ ముసలాయన ఎవరో కాదు నారా చంద్రబాబునాయుడు అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సబికులకు వివరించారు. జాబు రావాలంటే బాబు రావాలని, చంద్రబాబు మళ్లీ చెబుతున్నాడు. ఆ మనిషికి ఇంకా బుద్దే రాదని గతాన్ని గుర్తుకు తెచ్చుకోమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో ఉన్న బంగారు తిరిగి రావాలంటే.. బాబురావాలి, పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే బాబురావాలని టిడిపి అధికారంలోకి రాక ముందు ప్రకటనలు ఇచ్చారని టిడిపి అధికారంలోకి వచ్చాక ఏమి చేయలేదన్నారు. నెల నెలా నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేశారు. ఎన్నికలకు ముందు పింఛన్లు ఇస్తానని , పొదుపు సంఘాలకు ఏదో చేస్తానని హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశార న్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత పొదుపు సంఘాలకు 14,200 కోట్లు మాఫీ చేయలేదని, సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేశాడని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత చంద్రబాబునాయుడు పాలనపై విరుచుకు పడ్డారు. ఇదే పెద్ద మనిషి మళ్లీ టేపరికార్డు ఆన్ చేశారని, అవే డైలాగులు చెబుతున్నాడని ఆయన మాయ మాటలు, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

**మన పిల్లలంతా సత్యనాదెండ్లలా తయారు కావాలి** : మన పిల్లలు అత్యుత్తమంగా తీర్చి దిద్దేలా వైసీపీ ప్రభుత్వం విద్యా సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ ప్రయత్నాలు కేవలం ఉద్యోగాల కోసం కాదు, లీడర్లుగా వారిని తీర్చి దిద్దాలని తపన పడుతున్నానని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మన పిల్లల్ని లీడర్లుగా చేసేందుకే జగనన్న ఆలోచిస్తున్నాడు. మన పిల్లలంతా మైక్రో సాఫ్ట్ సత్యనాదెండ్లలా మిగతా 3 లో



సభలో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

# సిఎం కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు రైతుల యత్నం

## లాగిపడేసిన సిఎం భద్రతా సిబ్బంది





సిఎం క్యాన్వాయ్‌ను అడ్డుకుంటున్న రైతులు



**ధర్మవరం టౌన్; ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్‌ను పోతులనాగేపల్లి రైతులు అడ్డుకునే యత్నం చేశారు. అయితే వారిని సిఎం భద్రతాసిబ్బంది లాగిపడేశారు. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా నార్పలలో జరిగిన సమావేశానికి ముఖ్యమంత్రి వచ్చిన విషయం తెలిసిందే. తిరుగు ప్రయాణంలో హెలీకాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో రోడ్డుమార్గం గుండా పుట్టపర్తికి వెళ్ళేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. నార్పల నుండి బత్తలపల్లి, ధర్మవరం, కొత్తచెరువుల మీదుగా పుట్టపర్తికి వెళుతుండగా ధర్మవరం మండలం జగనన్న కాలనీ సమీపంలో రైతులు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు యత్నించారు. అయితే ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వారిని పక్కకు లాగిపడేశారు. ఈ సందర్భంగా రైతులు రోడ్డుపై భైటాయించి నిరసన వ్యక్తం చేశారు. మహిళారైతులు రోడ్డుపై పడుకుని ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలకు సేకరించిన 210 ఎకరాల భూములకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని వారు నిరసన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల చుట్టూతిరిగినా ప్రయోజనం లేదని వారు వాపోయారు. ఉన్న భూమిని లాక్కొని తమను నిరాశ్రయులను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ళు గడచినా పరిహారం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. అనుకోకుండా జరిగిన ఈ ఘటనకు అధికారులు అవాక్కయ్యారు. ఎలాంటి దుచ్చర్యలు జరగకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదు


ప్రజా సంఘాల నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంత పురం జిల్లా నార్పల మండల కేంద్రంలో విద్యా వసతిదీవెన కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే కార్యక్రమం ఉన్నందున ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాకి వచ్చే క్రమంలో కొందరు దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని పిలుపు ఇవ్వడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని మండల కేంద్రాలలో దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకొని అరెస్టు చేస్తున్నారు. తదనంతరం సొంత పూచికత్తుతో విడుదల చేస్తున్నారు. ఇదే క్రమంలో భాగంగా కళ్యాణదుర్గం మండల కేంద్రంలో పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం టౌన్ సిఐ గౌరవనీయులు తేజోమూర్తి దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసిన అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నిరసన తెలపడం ప్రజా స్వామ్యంలో మా హక్కు, పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు మా హక్కులను కాలరాయడం తగదు అని పలువురు నాయకులు అభిప్రాయ పడ్డారు. అరెస్టు చేయబడిన నాయకులతో జిఎస్ఎస్. రాష్ట్ర అధ్యక్షులు తిప్పేస్వామి నాయక్ ధనుంజయనాయక్, అచ్చు ప్రసాద్ ఆర్‌కె రాజు, వంశీ, పాలవాయి సుధాకర్, ఎర్రిస్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడ్డ బైకులు వేలం పాట


వేలం పాట నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

**శెట్టూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండలం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన బైకులను ఎక్సైజ్ సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది బహిరంగ వేలం పాట నిర్వహించడం జరిగింది. మొత్తం 12 బైకులకు వేలం పాటలు నిర్వహించగా, వేలం దారులు ఏడు బైకులను మాత్రం క ఒన్నారు. దీని ద్వారా 1,15,758 రూపాయలు వేలం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ వారు పాల్గొన్నారు.

## మండల సర్వ సభ్య సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి


ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డి

**శెట్టూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందు వల్ల జడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు కోఆప్షన్ మెంబర్లు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా స్థానిక ఎంపిపి లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానికంగా ఉన్నటువంటి సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాల గురించి పట్టించుకునేందుకు ఈ సమావేవ: ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్క ప్రభుత్వాధికారి ఈ సమావేశానికి హాజరవుతున్న ఏ సమస్య అయినా సరే అక్కడికక్కడే పరిష్కరించే దిశగా సమావేశ: జరుగుతుందని తనకి ఎంపిపి తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో డాక్యూమెంట్ రైటర్ దుర్మరణం

**-ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహంతో ఢీకొనడంతో ప్రమాదం**

**-అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ఘటన**


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మీనుగ లక్ష్మన్న

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలో 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు అనంతపురం-బళ్లారి 42వ జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దముష్టూరు గ్రామానికి చెందిన మీనుగ లక్ష్మన్న (50) అనే డాక్యూమెంట్ రైటర్ దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉరవకొండలో డాక్యూమెంట్లు రాస్తూ జీవనం సాగిస్తున్న మీనుగ లక్ష్మన్న తన భార్య వెంకటలక్ష్మితోపాటు తన కుమార్తె, మరో చిన్నారితో కలిసి ద్విచక్రవాహనంలో రాత్రి స్వగ్రామం బయలుదేరాడన్నారు. చిన్నముష్టూరు గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఇంద్రావతికి చెందిన చాకలి రాముకు చెందిన ఇనుప సామాగ్రితో కూడిన ట్రాక్టర్‌ను వెనుకవైపు నుంచి తన ది ్వచక్ర వాహనంతో బలంగా ఢీకొనడంతో తీవ్రగాయాలతో మీనుగ లక్ష్మన్న అక్కడిక్కడే మృతి చెందగా ఒక చిన్నారి గాయపడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాద మృతుని కుటుంబానికి ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పరిహారం రూ.20 లక్షలు చెల్లింపు

**-షేక్షానుపల్లికు చెందిన పుష్పావతి అందించిన చీఫ్ మేనేజర్ కె.నందగోపాల్**


ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సొమ్మును నామినీ పుష్పావతికు అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకం కింద ప్రీమియం చెల్లించి ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన డేవిడ్ అనే పాలసీదారుడి భార్య (నామినీ) పుష్పావతికు 20 లక్షల రూపాయల ప్రమాద బీమా సాయాన్ని ఎస్‌బీఐ అధికారులు అందజేశారు. పట్టణంలోని స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మృతుని భార్య పుష్పావతికు చీఫ్ మేనేజర్ కె.నందగోపాల్, డిప్యూటీ మేనేజర్ కె.పరమేశ్వర్ బీమా పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ కె.నందగోపాల్ మాట్లాడుతూ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ పరిధిలోని ప్రమాధ బీమా పథకంలో చేరి ఏడాదికి 1,000 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే సదరు వ్యక్తి ప్రమాదంలో మరణించినా, శాశ్విత అంగవైకల్యం పొందినా బీమా పరిహారం అందించడం జరుగుతుందని వివరించారు.

# ఘనంగా ఎంఎల్‌సి ఇక్బాల్ జన్మదిన వేడుకలు


రక్తదానం చేస్తున్న ఇందాద్

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ జన్మదిన వేడుకలను బుధవారం వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఏపిపి ఇందాద్, తదితరులు రక్తదానం చేశారు. అదేవిధంగా 1వవార్డులో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కౌన్సిలర్ మద్దన జయప్ప, మల్లికార్జున, తదితరులు కేక్ కట్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇక్బాల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## సిఎం జగన్‌కు పరిశుద్ధ గ్రంథం బహూకరణ


జగన్‌కు గ్రంథం అందచేస్తున్న మున్సిపల్‌చైర్‌పర్సన్

**హిందూపురం టౌన్, ఏప్రల్ 26 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా నార్పల పర్యటనకు వచ్చిన సందర్భంగా హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ సిఎంకు పుష్పగుచ్ఛం అందచేసి ఘనస్వాగతం పలికి పరిశుద్ధ గ్రంథాన్ని బహూకరణ చేశారు.

## ఇంటర్‌లో పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు..!

**-975 మార్కులతో టాపర్‌గా నిలిచిన ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని దేవి -గత ఏడాడితో పోల్చితే మోదటి, ద్వితీయ సంవత్సరాల్లో మెరుగుపడిన ఫలితాలు**


దేవి (సెకెండ్ బైపీసీ 975)


సౌజన్య (సెకెండ్ బైపీసీ 952)


ఇందు (సెకెండ్ సీఈసీ 899)


తాజుద్దీన్ (సెకెండ్ సీఈసీ 919)


మహేష్ (సెకెండ్ ఎంపీసీ 905)


అనీల్‌కుమార్ (ఫస్ట్ హెచ్‌ఈసీ 439)


వన్నూర్‌బీ (ఫస్ట్ సిరికల్చర్ 430)


స్నేహ (సెకెండ్ ఎంపీసీ 966)

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని దేవి 975 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. అదే కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని సౌజన్య 952 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, సీఈసీ విద్యార్థిని ఇందు 899 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరంకు చెందిన 89 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 37 మంది ఉత్తీర్ణత సాధించగా ఉత్తీర్ణత 41శాతంగా నమోదైందని కళాశాలల ఉమ్మడి ప్రిన్సిపాల్ ఎస్.మమత తెలిపారు. మోదటి సంవత్సరం చెందిన 146 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 86 మంది ఉత్తీర్ణత సాధించగా 59శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీఈసీ విద్యార్థి శిలార్ తాజుద్దీన్ 919 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలువగా, ఎంపీసీ విద్యార్థి ఎస్.మహేష్ 905 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. మోదటి సంవత్సరం హెచ్‌ఈసీ విద్యార్థి అనీల్‌కుమార్ 439 మార్కులతో టాపర్ నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. వృత్తి విద్యా కోరు ్స మోదటి సంవత్సరం సిరికల్చర్‌కు చెందిన వన్నూర్‌బీ 430 మార్కులతో ఆ విభాగంలో టాపర్‌గా నిలిచిందన్నారు. బాలుర జూనియర్ కళాశాల నుండి ద్వితీయ సంవత్సరానికి చెందిన 105 మంది పరీక్షలు రాయగా 45 మంది ఉత్తీర్ణత సాధించగా 43శాతం ఉత్తీర్ణత నమోదైందని, మొదటి సంవత్సరం చెందిన 95 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణత సాధించగా 41శాతం ఉత్తీర్ణత నమోదైందని ప్రిన్సిపాల్ వివరించారు. కాగా గత ఏడాదితో పోల్చితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫలితాలు మెరుగుపడటం విశేషం. కాగా పట్టణంలోని మహాత్మా జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని గట్టు స్నేహ 966 మార్కులతో టాపర్‌గా నిలిచిందని కళాశాల వర్గాలు తెలిపాయి.

## విద్యార్థులకు మజ్జిగ, శీతల పానీయాలు పంపిణీ


విద్యార్థులకు శీతల పానీయాలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ రవి కిరణ్

**కనగానపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బుధవారం మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ మాట్లాడుతూ.. ఎండలు మండిపోతున్న తరుణంలో వాటి నుంచి ఉపశమనం పొందడం కోసం తమ సొంత ఖర్చులతో విద్యార్థినీ, విద్యార్థులకు శీతల పానీయాలతోపాటు మజ్జిగను ప్రతి రోజు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజినేయులు, కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసుబ్రమణేశ్వరస్వామికి సామూహిక అభిషేకాలు


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** మద్దికెర మద్దమ్మ కుంటపై వెలసిన ఆరోగ్యప్రదాత సంతానవరధుడైన శ్రీసుబ్రమణ్య స్వామికి బుధవారం షష్టి సందర్భంగా సామూహిక అభిషేకాలు, హోమాలు, విశేషపూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఏరా ్ట్లను ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్ పర్యవేక్షించారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్**

**-రైతు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ, సీపీఎం బృందం**


రైతు కుటుంబంతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** వ్యవసాయం కోసం చేసిన అప్పులభారం తాళలేక బావివి లోదూకి ఆత్మ హత్య చేసుకున్న యువరైతు ఆరేళ్ల నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామంలో ఈనెల 24వ తేదీన బావిలోపడి ఆత్మహత్య చేసుకున్న రైతు ఆరేళ్ల నాగరాజు కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతోపాటు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఓబులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కేశవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.విరుపాక్షితో కూడిన బృందం పరామర్శించింది. రైతు ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను, కుటుంబ సభ్యుల వివరాలను బృందం సేకరించింది. రైతుకు 15 లక్షల రూపాయల వరకు అప్పు ఉందని వ్యవసాయం తప్ప మరొక జీవనాధారంలేదని, మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారని ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ప్రభుతవంపై ఉందన్నారు. రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రైతు ఆత్మహత్యల్లో దేశంలో 3వ స్థానంలో కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవించడం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో గూళపాళ్యం ఉప సర్పంచ్ ఆలుసాబ్, హమాలీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే గో-గ్రీన్ కార్యక్రమం

**- మొక్కలు నాటి సంరక్షించాలన్న ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ**


మొక్కలు నాటుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం చిన్నముష్టూరు గ్రామంలో గో-గ్రీన్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు వివిధ ప్రదేశాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె.అ శ్రాప్ అలీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు కనీస బాధ్యతగా కనీసం ఒక్క మొక్కనైనా నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. వృక్షో రక్షతి రక్షితః అన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్లి పర్యావరణ పరిరక్షణ, సర్వ ప్రాణకోటి మనుగడకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రిపుల్ యియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, భౌతికశాస్త్ర అధ్యాపకులు కె.ధనలక్ష్మి, సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి ఎన్.సులోచన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, అధ్యాపకులు బి.చంద్రంబాబు, చంద్రమోహన్, జి.సురేష్, జి.రాజేష్, శ్రీదివ్య, ఆఫీస్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**-పలువురు ఎంఆర్‌పీఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**


ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కౌకుంట్ల రవి, ను అరెస్టు చేసిన దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కౌకుంట్ల రవి, తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నార్పల పర్యటన నేపథ్యంలో బుధవారం ఉదయం వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర ్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను పోలీసులను అడ్డుపెట్టుకొని నొక్కుతోందని ఎస్సీలపట్ల అణచివేత ధోరణికు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎస్సీల వ్యతిరేకతను ఈ ప్రభుత్వం చవిచూడక తప్పదన్నారు.

## నాకు ఓటు వేసి కాంగ్రెస్‌కు శక్తినివ్వండి

**- 34వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి అభ్యర్థన**

**బళ్లారి, ఏప్రిల్26, ప్రభాతవార్త ;** బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి బుధవారం కూడా తన ప్రచార కార్యాన్ని కొనసాగించాడు. 34వ వార్డు భత్రిలో విస్తృతంగా ప్రచారం చేపట్టిన నారా భరత్‌రెడ్డి ప్రచార వాహనంపై రోడ్‌షోలో పాల్గొని తనకు ఓటు వేయాలని, అలాగే కాంగ్రెస్‌కు శక్తి నింపాలని, తద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల శ్రేయస్సును కాపాడే పార్టీ సిద్ధరామయ్య సీఎంగా ఉన్నప్పుడు నిరుపేదలకు అన్నభాగ్యలాంటి జనపర యోజనలు జారీలోకి తీసుకొచ్చారు. ఇప్పుడు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పలు గ్యారెంటీ యోజనలను ప్రకటించింది. మహిళలకు ప్రతినెలా రూ.2 వేలు చొప్పున ఆర్థికసాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ యోజన, పది కేజీల ఉచిత బియ్యం పంపిణీ లాంటి యోజనలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆచరణలోకి తీసుకొస్తారని పేర్కొన్నారు. తనను ఆశీర్వదించడం ద్వారా మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలం నింపాలని అభ్యర్థించారు. 34వ వార్డు పరిధిలోని శ్రీ ఈరన్నదేవస్థానంలో పూజలు చేసిన అనంతరం భరత్‌రెడ్డి ప్రచార కార్యాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని సమస్యల గురించి భరత్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, తాను గెలవగానే భత్రిలో సమస్యలను పరిష్కరించేందుకు దగ్గరుండి పని చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ తన సేవలను గుర్తించి టికెట్ ఇచ్చిందని, ఆ గౌరవాన్ని తాను నిలబెట్టుకుంటానని, అందుకు అవకాశం మీరు ఇవ్వాలని భరత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బళ్లారి సిటీని గ్రీన్‌అండ్ క్లీన్ సిటీగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపిన ఆయన, అవినీతిరహిత పారదర్శకపాలన ఇవ్వడం ప్రజల కనీస సమస్యలు నివారించే పాలన తీసుకొచ్చే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలోని 25 వేల పారిశుద్ధ్య కార్మికుల విధులను రెగ్యులర్ చేసేందుకు కూడా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిందని చెప్పారు. ఈ సందర్భంలో మాజీ మేయర్ రాజేశ్వరిసుబ్బరాయుడు, డీసీసీ అధ్యక్షుడు విష్ణుబోయపాటి, కార్పొరేట ర్లు మించు శ్రీనివాస్, వివేక్, ప్రభంజన్‌కుమార్, చంద్రమ్మ, గుడ్లు రవి తదితర పాలికె సభ్యులు, స్థానిక ప్రముఖులు ప్రచార కార్యంలో పాల్గొన్నారు. దారి పొడవునా భరత్‌రెడ్డికి స్థానికులు జేజేలు పలికారు. తమ ప్రాంతానికి వచ్చిన భరత్‌రెడ్డిని పూలమాలతో ఆహ్వానం పలకడం కనిపించింది.


34వ వార్డు భత్రిలో ప్రచారంలో భాగంగా ప్రసంగిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి

# కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ పాదయాత్ర ప్రచారం


కప్పగల్ రోడ్డులో కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ ప్రచార దృశ్యం

**బళ్లారి, ఏప్రిల్26, ప్రభాతవార్త ;**

బళ్లారి నగరంలో ఎన్నికల వేడి మరింత ఊపందుకుంది. హై ఓల్టేజ్ నియోజకవర్గంగా బళ్లారి సిటీ క్షేత్రం చేరనుంది. కారణం కాంగ్రెస్, కేఆర్‌పీపీ పార్టీల అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీగా ఏర్పడే అవకాశం లేకపోలేదు. బుధవారంనాడు కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. 21వ వార్డు కప్పగల్ రోడ్డులో బద్రినారాయణ దేవస్థానం ప్రాంతంలో ప్రచారానికి వెళ్లి కేఆర్‌పీపీ అభ్యర్థి లక్ష్మిఅరుణ పాదయాత్ర ద్వారా ప్రచారం చేస్తుండగా వీధిలోని మహిళలు, యువతులు, ప్రజలు గుమిగూడి ఆమెకు అభివాదం చేసి ఆమె వెంట ప్రచారానికి వెళ్లడం కనిపించింది. ఈ సందర్భంలో ప్రజలతో మాట్లాడిన ఆమె తనకు ఓటు వేసి గెలిపించాలని, రాష్ట్రమే బళ్లారివైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తానని గాలి జనార్దన్‌రెడ్డి బళ్లారి నగరం అభివృద్ధిపై పెట్టుకున్న ప్రధాన యోజనలు జారీలోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో క్రిష్ణ, రమేష్, దుర్గన్న, మారెన్న, నాగరాజ్, మంజు, చిరంజీవి, గాలి లక్ష్మిఅరుణ సమక్షంలో కేఆర్‌పీపీ పార్టీలో చేరారు. పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హంపీరమణ, మల్లికార్జున ఆచార్, ప్రకాష్‌రెడ్డి, ఉప్పార హనుమేష్, రాఘవేంద్ర, ఆనంద్, వాసు, గుర్రం వెంకటరమణ, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పోలేదు

**- బళ్లారి రూరల్ గ్రామాల్లో ఎమ్మెల్యే నాగేంద్ర విస్తృత ప్రచారం**


బళ్లారి రూరల్ పరిధిలోని గోటూరు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే నాగేంద్ర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినప్పటి దృశ్యం

**బళ్లారి, ఏప్రిల్26, ప్రభాతవార్త ;**

అవినీతి, లంచావతారాల బీజేపీ ప్రభుత్వంతో విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారని, మార్పు కోరి కాంగ్రెస్‌కు ఓటువేసే రోజులు సమీపంలో ఉన్నాయని బళ్లారి రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బి.నాగేంద్ర తెలిపారు. తాలూకాలోని మోకా చుట్టుపక్కల గల గోటూరుకు చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే నాగేంద్ర సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైరదేవనహళ్లి సత్యనారాయణరెడ్డి నేతృత్వంలో గోటూరుకు చెందిన బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, బి.అశోక్‌రెడ్డి, హెచ్.హనుమంతరెడ్డి, బసవన్నగౌడ, ఎం.లక్ష్మన్న, కురుబ నాగప్ప, చంద్రశేఖర్, శ్రీశైలరెడ్డి తదితర వంద మందికి పైగా బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్‌కు ఏనుగంత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ యోజనల గురించి వివరించి చెప్పి ఓటు వేసేలా చూడాలని వారికి నాగేంద్ర సూచించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పట్ల ఆసక్తితో ఉన్నారని, వారి ఆశలు నీరుగాకుండా మనమంతా కలిసిగట్టుగా పార్టీని గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు శ్రమిద్దామని చెప్పారు. ఈ సందర్భంలో ప్రచారంలో స్థానిక యువకులు ఎమ్మెల్యే నాగేంద్రను కలిసి గెలుపుకు సహకరిస్తామని, వారంతా మద్దతు తెలిపారు.

## అవినీతి బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపండి

**- కురుగోడు ప్రచారసభలో మాజీ సీఎం సిద్ధరామయ్య**


కురుగోడులో కంప్లీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ పరంగా ప్రచారంలో పాల్గొని ప్రసంగిస్తున్న మాజీ సీఎం సిద్ధరామయ్య

**బళ్లారి, ఏప్రిల్26, ప్రభాతవార్త ;**

అవినీతి కుంభకోణాల్లో తమ కమీషనన్ పర్సంటేజీల్లో మునిగిపోయి ప్రజల పాలన పట్టించుకోని బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, ప్రజలు సరైన నిర్ణయం తీసుకునే రోజు దగ్గర పడిందని, ఓటు ఆయుధంతో బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని విధానసభ ప్రతిపక్షనాయుడు, మాజీ సీఎం సిద్ధరామయ్య తెలిపారు. బళ్లారి జిల్లా కురుగోడు పట్టణంలో కంప్లీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ పరంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బుధవారం పాల్గొని ప్రసంగించారు. మీ ప్రజా ప్రతినిధిగా అభ్యర్థి గణేష్ ఐదు సంవత్సరాల వ్యవధిలో ఉత్తమరీతిలో కార్యం నిర్వహించినట్లు తనకు తెలిసిందని, అందుకే కురుగోడుకు తాను గణేష్‌పరంగా ప్రచారం చేసేందుకు వచ్చినట్లు చెప్పారు. కురుగోడు పట్టణాన్ని, కంప్లీ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు గణేష్‌కు మరొకసారి అవకాశం ఇవ్వాలని, తప్పనిసరిగా అతనితో మేము అభివృద్ధికి ఎలా సహకారం అందిస్తామో మీరే చూస్తారు కదా అని ప్రజల హర్షధ్వానాల మధ్య తెలిపారు. మంత్రి శ్రీరాములు, అతడి అల్లుడు సురేష్‌బాబు కలిసి కంప్లీ పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీని తమ స్వాధీనం చేసుకునేందుకు కుట్ర నడిపారు. ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసేందుకు వారిద్దరు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో 160 హామీలు ప్రకటించినట్లు, అందులో 150 హామీలు పరిష్కరిస్తానని తెలిపిన సిద్ధరామయ్య, బీజేపీ వారు 600 హామీలు ఇచ్చారు. కేవలం 50 హామీలు కూడా పరిష్కరించలేదు. కేవలం పర్సంటేజీలు, లంచాలకు లోబడి ఉండడమేనని ఆరోపించారు. ఈ సందర్భంలో మాజీ మంత్రి అల్లం వీరభద్రప్ప, ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చొక్క బసవన్నగౌడ, కెఎస్ఎల్‌స్వామి, జిల్లా అధ్యక్షుడు రఫిక్, బి.ఎం.పాటిల్, కొళగల్ అంజిని, అమరేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ రంగాలలో సమాన వాటా కోసం మాదిగలు మరోపోరాటానికి సిద్ధం కావాలి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ కోసం విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ రంగాలలో సమాన వాటా కోసం మాదిగలు మరోపోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురపాటి బ్రహ్మయ్య మాదిగ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం పట్టణంలో గత ఉపాధ్యాయ భవన్‌లో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వై.భీమలింగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మయ్య విచ్చేసి మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గత 28 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తూ వస్తున్నాయి. మేము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని మాట్లాడిన బిజెపి పెద్దలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణ ఊసే ఎత్తడం లేదు, మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే బిజెపికి మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు చెన్నోళ్ల, తిరుపాలు, మెచ్చిరి జయప్రకాష్, కూడేరు లక్ష్మన్న, సాకే గురుమూర్తి, పాండు, కణేకల్, గంగాధర్, ఎంఎస్ ఎఫ్ రామాంజి, కోటంక రామా ంజి, తిప్పేస్వామి, రామన్న, రాజు, కూడేరు, ముత్యాలు, బాబు, వెంకటేష్, నాగార్జున, చెలిమప్ప, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బ్రహ్మయ్య

## కలుస్తామంటే కలవనీరు మా బాధలు తీరేదెలా..?

### - గొప్పలు చెప్పుకోవడానికే ముఖ్యమంత్రి వస్తున్నారు.. సాకే హరి

రాప్తాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మా సాధక బాధలు కలిసి చెప్పుకుందామంటే అనుమతి లేదని అడ్డుకుంటారు మా గోడు తీర్చే వారెవరని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ముఖ్యమంత్రి నార్పల పర్యటనలో నిరసన, ధర్నాలు చేస్తారని ముందస్తుగా తెల్లవారు జామునే రాప్తాడు పోలీసులు సాకే హరిని తన ఇంటి నుంచి అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాకే హరి విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎందుకు వస్తున్నారని పేదల యోగ క్షేమాలు తెలుసు కోరా..? అయితే ప్రచార ఆర్బాటాలకు వస్తున్నట్లు కాకా మరేమనాలి. ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలను రద్దు చేశారు. తిరిగి ప్రవేశ పెట్టాలని కొరుతామంటే సరే అన్న ఉన్నతాధికారులు ఉన్నట్టుండి వీలు కాదనడంలో ఆంతర్యం ఏమిటో మీ పరిపాలన గాడి తప్పి ఉండాలి లేదా నియంతృత్వ స్వభావం అయి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎస్సీ, ఎస్టీలకు సమయాన్ని కేటా యించాలని డిమాండ్ చేశారు. సీఎం పర్యటనలో ఎంత సమయం వృథా అవుతుందో అందులో కాసింత కేటాయిస్తే మీకు విలువైన, సంతృప్తికరమైన సమాచారం తెలుసుకోవచ్చున్నారు.


సాకే హరిని అరెస్టు చేస్తున్న పోలీసులు

## ఉపాధ్యాయున్ని వేదిస్తే ఉద్యమిస్తాం.. ప్యాప్టో

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

10వ తరగతి మూల్యాంకనము జరుగుతున్న కెఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల, అనంతపురంలో భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్యాప్టో పిలుపు మేరకు అనంతపురం జిల్లా ప్యాప్టో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో ప్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. ఉపాధ్యా యులకు నాణ్యమైన విద్య అందించలేదనే సాకుతో షోకాజు నోటీసులు, సస్పెన్షన్లు చేయడం సరికాదని ఈ ధోరణి ఇలాంటి కొనసాగితే ప్యాప్టో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమము చేపడు తామని తెలిపారు. ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం మాని వేసి ప్రశాంతంగా విద్యను బోధించే వాతావరణము కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాప్టో చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్ సెక్రెటరీ జనరల్ లింగమూర్తి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ నరసింహులు, రమణారెడ్డి, రవీంద్ర, సూర్యుడు, లింగమ య్య, కోటేశ్వరప్ప, రాజశేఖర్, వెంకటేష్, కృష్ణమోహన్, సుబ్బరాయుడు, సరోదరోవలి, బిఆర్.రాజా, ఫణి భూషణ్, వన్నప్ప, చితంబరరెడ్డి, రామాం జినేయులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ప్యాప్టో నేతలు

## బొమ్మన ఆధ్వర్యంలో సీఎం సభకు బయల్దేరి వెళ్లిన వైసీపీ శ్రేణులు

శింగనమల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో బుధవారం జరిగిన వసతి దీవెన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హాజర య్యారు. ఈ బహిరంగ సభకు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ న శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు జ డ్పిటిసి, ఎంపిపి, సర్పంచులు, ఎంపి టిసిలు, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, చెన్నకేశవులు, ఎన్‌వి. నారాయణ, పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సీఎం సభకు వెళ్తున్న వైసీపీ శ్రేణులు

## ఎస్ఎస్‌బిఎన్ ప్రాంగణ నియామకాలు

### - ఇంటర్వ్యూలలో 10 మంది విద్యార్థుల ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయిబాబా జాతీయ కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ (సిడిసి) ఆధ్వర్యంలో నేడు బుధవారం జరిగిన ప్రాంగణ ఇంటర్వ్యూలలో మొత్తం 10 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. ప్రభాకర్‌రాజు తెలిపారు. ఈ ప్రాంగణ ఇంటర్వ్యూలకి హెటిరో డ్రగ్స్ తరుపున సంస్థ హెచ్ఆర్ సిమోను హాజరయ్యా రు. ఇందులో జూనియర్ కెమిస్ట్, ఆపరేటర్ ఉద్యోగాల కోసం మొత్తం 57 మంది కెమిస్ట్రీ, కామర్స్ విద్యార్థులు రెండు దశలలో పోటీ పడ్డారు. మొదటి దశ ఆన్‌లైన్ ఎగ్జామ్స్‌లో ఎంపికైన 29 విద్యార్థుల్లో, రెండవ దశలో 10 మంది విద్యార్థులు ముఖ ఇంటర్వ్యూలో విజయం సాధజంచి ఉద్యోగాలు సాధిం చారు. వీరికి రూ.2,68,000 వార్షిక వేతనం లభిస్తుంది. తమ కళాశాలలో ఇటువంటి ప్రాంగణ ఇంటర్వ్యూలను నిర్వహించడం పట్ల కళాశాల ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, కరెస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సిడిసి కన్వీనర్ కె.దేవికి మణి ఆధ్వర్యంలో సభ్యులు డా.ఎం.నాగేంద్ర వరప్రసాద్, ఎం.విష్ణువం ్దన్‌రెడ్డి, ఎం.మురళీ, డా.జిఎన్ రామకృష్ణ, సి.మంజువాణి ఎం.సురేంద్ర కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన అభ్యర్థులు

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### - ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్

రాప్తాడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా నార్పల మండలానికి వస్తున్న సందర్భంగా రాప్తాడు పోలీసులు ఏఐ ఎస్ఏ నాయకులు మంజు నాథ్‌ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యార్థి నిరుద్యోగులను ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. అధికారంలో రాక ముందు జగన్‌మోహన్‌రెడ్డి అనేక హామీలు విద్యార్థి నిరుద్యోగులకు ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వంలోకి వచ్చినాక ఒకటి అంటే ఒకటి చేయకపోగా ఉన్న వాటిని తీసివేయడం జరుగు తుంది. నిరుద్యోగులకు ప్రతి ఏటా జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నాకు ఒక్క సంవత్సరం కూడా సరైన జాబ్‌క్యాలెండర్ ఇవ్వకపోవడం చాలా దురదృష్ట కరమన్నారు.


మంజునాథ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

## జిసిడిఓ పోస్టుకు ఒకే దరఖాస్తు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్షలో ఖాళీగా ఉన్న జిసిడిఓ పోస్టులకు ఒకే దరఖాస్తు వచ్చింది. దరఖాస్తుల గడువు బుధవారంతో ముగిసింది. గార్లదిన్నె మండలం మర్తాడు హై స్కూల్ హెచ్ఎం వాణిదేవి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని డిఇఓ, ఏపిసి ఎం.సాయిరామ్ తెలిపారు.

## రుద్రంపేట నుంచి సిఎం సభకు తరలిన నాయకులు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

శింగనమల నియోజకర్గం ఎమ్మెల్యే జోన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న వసతి దీవెన కార్యక్రమానికి రూరల్ మండలం రుద్ర ంపేట గ్రామ పంచాయితీ నుంచి గ్రామ సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్ ఆధ్వర్యంలో జగనన్న వసతి దీవెనకు నాయకులు,కార్యకర్తలు ,మహిళాలు తరాలివెళ్ళెరు.పాపంపేట గ్రామ నుంచి ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, మండలకన్వీనర్లు గోవింద్‌రెడ్డి, పవ న్‌కుమార్, ఉప్పరపల్లి సావి త్రి,శ్రీనివాసులు,కాటిగానికాల్వ సర్పంచ్ శీలక శారద ఆదినారాణరెడ్డి, కక్కల పల్లిసర్పం చ్‌క్రిష్ణయ్య,తాటిచెర్ల సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి,రాచానపల్లి సర్పంచ్ అంజి నేయులు,అక్కంపల్లి సర్పంచ్ భర్త వడ్డే లింగమయ్య,అకుతోటపల్లి సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి, ఇటుకలపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కొడిమి సర్పంచ్ సుబ్బిరెడ్డి, కందుకూరు సర్పంచ్ ప్రశాంత్‌కు మార్, ఎంపిటిసి రాగే రేవతి పెద్దప్ప, కామారుపల్లి మాజీ సర్పంచ్, లోక్‌నాథ్‌రెడ్డి, కామారుపల్లి ఎంపిటిసి భర్త వై.రామకృష్ణరెడ్డి,కొడిమి సర్పంచ్ సుబ్బిరెడ్డి, పూలకుంట సర్పంచ్ కృష్ణారెడ్డి, కక్కలపల్లి కాలనీ నుంచి ఎంపిటిసిలు డాక్టర్ శ్రీనివాసులు,వడ్డే శ్రీనివాసులు, ఆధ్వర్యంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.


ఆదినారాయణ నాయక్ ఆధ్వర్యంలో సిఎం సభకు తరాలివెళ్ళుతున్న మహిళాలు,నాయకులు.

## పేదల ఆకలి తీర్చడం సంతోషకరం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

పేదల ఆకలి తీర్చడం సంతోషకరమని నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మలమురళి అన్నారు. బుధ వారం నగరంలోని ప్రభుత్వా సుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మన కుటుంబసభ్యుల శుభకార్యాల సమయంలో, వైశాఖ మాసం కావడం వల్ల ఏ చిన్నపాటి దానంచేసినా ఎంతో పుణ్యం వస్తుందని మన పురాణాలు తెలియచేస్తున్నాయన్నారు. కావునా వైశాఖ మాసంలో అవసరంలో వున వారికి మంచినీళ్లు, మజ్జిగ, అన్నం, గొడుగులు, చెప్పుడు, చాపలు ఇలాంటివి ఇవ్వడం వల్ల చాలా పుణ్యం వస్తుందన్నారు. పుట్టినరోజు సందర్భంగా లేదా పుట్టినరోజును పురస్కరించుకుని పేదలకు అన్నదానం చేయడం మళ్లీ పుట్టినరోజు వచ్చే వరకు గుర్తుంటుందన్నారు. ప్రతి పుట్టిన రోజుకు పేదలకు సహాయం చేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ఓబుల్‌పతి, దేవప్రసాద్, చంద్రశేఖర్, కిష్టప్ప, పాపయ్య, సుబ్బారావు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

## గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షా ఫలితాల్లో మండల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

యాడికి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిరావుపూలే బిసి గురుకుల పాఠశాల ప్రవేశపరీక్ష ఫలితాల్లో మండలంలోని కోనఉప్పలపాడు, యాడికి విజన్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో మండలంలోని కోనఉప్పలపాడు గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కౌశిక్ 8వర్యాంకు, విక్రమం 11, హేమంత్‌కుమార్ 33, ఆనంది 41, ఇంద్రకీ 48, కిరణ్ 54, గుణతరంగా 69, మద్ద హరిప్రియ 72, మహీధర్ 99, క్రాంతికుమార్, లిఖితప్రణీత, హరిప్రియలు 200లోపు ర్యాంకులు సాధిం చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అత్యుత్తమైన క్రమశిక్షణతో శిక్షణ అందించి విద్యార్థులు ప్రతిభ సాధించడం పట్ల తమదైన పాత్ర వహించినట్లు తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను అభినందించారు. గత ఏడాది ప్రతిభ చూపి 5 మంది విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రవేశపరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపి సీట్లు సాధించినట్లు వారు పేర్కొన్నారు.

## జగనన్న వసతి దీవెనకు తరలిన నేతలు


శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిఎం సభకు తరాలివెళ్ళుతున్న దృశ్యం.

అనంతపురం రూరల్, ఏప్రిల్26ప్రభాతవార్త:

శింగనమల నియోజకర్గం నార్పలలో ఎమ్మెల్యే జోన్నల గడ్డ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న వసతి దీవెన కార్యక్రమానికి రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయకులు, కార్య కర్తలు, మహిళాలు తరాలి వెళ్ళెరు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు,ప్రజల కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చి వారి జీవితాలల్లో వెలుగులు నింపడం జరుగుతుం దన్నారు. అందుకే జగన్ వెంటే జనం రాబోయే 2024 ఎన్నికలల్లో వైఎస్‌ఆర్‌సిపి మళ్లి అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లి ఏపి ముఖ్యమంత్రి కావడం కాయమన్నారు.

# తొమ్మిది నెలలుగా జీతాలేవ్...!

## ఇదీ ఏపిఇడబ్ల్యూఐడిసి ఉద్యోగుల పరిస్థితి - తెలిసినా పట్టించుకోని ప్రభుత్వం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉద్యోగులు తమకు వచ్చే జీతంతోనే కుటుంబాన్ని పోషించుకోవాల్సి వుంది. కానీ ఓ శాఖలోని ఉద్యోగులకు గత తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించ లేదు. దీంతో ఆ ఉద్యోగులకు తమ కుటుంబాల పోషణ భారమైంది. వడ్డీలకు అప్పులు తెచ్చుకుని కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఏపిఇడబ్ల్యూఐడిసి కార్యాలయంలో ఒక ఈఈ, ఇద్దరు డిఈలు, ఐదు మంది ఏఈలు, ఇతర సిబ్బంది మొత్తం దాదాపు 25 మంది ఉద్యో గులు పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులకు ఇతర శాఖల ఉద్యోగుల మాదిరిగా కాకుండా వివిధ ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే ఆ నిధుల నుంచి వచ్చే సూపర్‌విజన్ 7 శాతం నిధుల నుంచి జీతాలు చెల్లించాల్సి వుంది. ఇప్పటి వరకు నిర్మించిన భవనాల బిల్లులు కోట్లలో పెండింగ్ వున్నాయి. అలా బిల్లులు పెండింగ్ ఉండటం వలన ఉద్యోగులకు గత ఎడాది ఆగస్టు నుంచి ఈ ఎడాది ఏప్రిల్ నెల (9 నెలలు) వరకు జీతాలు మంజూరు కాలేదు. దీంతో ఉద్యోగులకు తమ కుటుంబ పోషణ భారంగా మారింది. చేసేదేమి లేక కుటుంబ పోషణ కోసం వడ్డీలకు అప్పులు తెచ్చుకుని కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. తొమ్మిది నెలలు అయినా జీతాలు రాకపోవడంతో వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారు ఉద్యోగుల ఇళ్ల వద్దకు వచ్చి తమ అప్పును వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ విషయం జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర అధికారుల వరకు అం దరికి తెలిసినా కూడా పెండింగ్ బిల్లులు చెల్లించడానికి ఏమాత్రం చర్యలు తీసు కోకపోవడం గమనార్హం. ఈ పరిస్థితి ఒ క్క ఉమ్మడి అనంతపురం జిల్లాలో కా దు రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కనీసం ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించి త మకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. అ యితే దీనిపై ఉన్నతాధి కారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.


అనంత పురం జిల్లా ఏపిఇడబ్ల్యూ ఐడిసి కార్యాలయం (ఫైల్)

**జీతాలు రాలేదన్న మాట వాస్తవమే : ఏపిఇడబ్ల్యూఐడిసి ఈఈ శివ కుమార్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా ఏపిఇడబ్ల్యూఐడిసి పరిధిలో దాదాపు 25 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు మంజూరైన బడ్జెట్‌లో సూపర్ విజన్ పేరుతో వచ్చే 7 శాతం నిధులతో జీతాలు చెల్లించడం జరుగుతుంది. అయితే భవనాల నిర్మాణాల బిల్లులు పెండింగ్ ఉండటం వలన జీతాలు పెండింగ్ పడ్డాయి. త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయి. ఆ తర్వాత జీతాలు కూడా చెల్లిస్తాం.

## కత్తి చూపి నగదును దోచుకెళ్లిన ఘటనలో ఇద్దరు అరెస్ట్

యాడికి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

తాడిపత్రి డిఎస్‌పి ఆదేశాల మేరకు మంగళ వారం రాత్రి 10 గంటల సమయంలో సిఐ రామకృష్ణ, యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, యాడికి సిబ్బంది, ఎఎస్ఐ వెంకటేష్, రామా ంజినేయులు, చాంద్‌బాషలతో కలిసి వేముల పాడు క్రాస్ వద్ద అనుమానాస్పదంగా సంచరి స్తున్న మధు, రజాక్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా వీరు సోమవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో వేములపాడు మోడల్‌స్కూల్ వద్ద నిలబడి వున్న లారీలోకి దూరి అందులో వున్న డ్రైవర్‌కు కత్తి చూపించి బెదిరించి అతని వద్ద వున్న 3.230 నగదు, సెల్ ఫోన్‌ను లాక్కెళ్లినట్లు వీరు 23వతేదీ సాయంత్రం రాయలచెరువులో మద్యం సేవించి హైవే మీద నిలబడి వున్న లారీ డ్రైవర్లను కత్తి చూపించి బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు లాక్కోవాలని నిర్ణయించుకుని పతకం ప్రకారం చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. బోయ మధు, అఫ్గాన్‌రజాక్ వలిలను అరెస్ట్ చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.


నేరస్తులను అరెస్టు చేసిన దృశ్యం

## 50 తులాల బంగారు చోరీ

కదిరి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని బందారు నగర్‌లోని చిన్నారెడ్డి నివాసంలో బుధవారం పట్టపగలే చోరీ జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కుటాగుళ్లకు చెందిన చిన్నారెడ్డి బందారు నగర్‌లో నివాసం ఉంటున్నారు. భార్య భర్తలు ఇద్దరు పక్క వీధిలోని దంతాల తయారీ కేంద్రం వద్దకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగ తలు పులను పగలగొట్టి బీరువాలో ఉన్న సొమ్ములను దోచుకెళ్లారు. ఆలస్యంగా ఇంటికి చేరుకున్న బాధజతులు దొంగతనం జరిగిన విషయాన్ని తెలుసుకుని లబోదిబోమంటూ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేపట్టారు.


సిసి పుటేజీలో కనిపిస్తున్న చోరీకి పాల్పడిన వ్యక్తి

## ప్రమాదవశాత్తు బాలిక మృతి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : మండలంలోని తంగేడుకుంట పంచాయితీ పరిధిలోని మద్దకవారిపల్లికి చెందిన జనార్ధన్ కుమార్తె మాధవి(13) ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు జనార్ధన్‌కు ముగ్గురు బాలికల సంతానంగా ఉన్నారన్నారు. కాగా చిన్న పిల్లలకు ఏర్పాటు చేసిన ఉయ్యాలలో మాధవి ఊగూతూ ఉండే దన్నారు. ఈ క్రమంలో బుధవారం ఉయ్యాలలో ఊగుతూ ఉండగా ప్రమాదవశాత్తు మాధవి చున్ని గొంతుకు ఉచ్చుగా బిగియడంతో మృతి చెందిందన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం ఎటువంటి ఫిర్యాదు అందలేని పోలీసులు తెలిపారు.


మృతి చెందిన మాధవి

# రాష్ట్ర ముఖ్యమంత్రికి నార్పల హెలీ ప్యాడ్‌లో ఘన స్వాగతం

అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం నార్పల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం.. బుధవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి విమానంలో బయల్దేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుగా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి హెలీ క్యాప్టర్‌లో ఉదయం 10:42 గంటలకు నార్పల హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు కె.వి.ఉషాశ్రీ చరణ్ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం డిఐజి ఆర్ఎస్.అమ్మిరెడ్డి, జిల్లా ఎఈఎస్పి కంచి శ్రీనివాసరావు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, సహాయ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్‌లు ముఖ్యమంత్రికి.. పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో.. ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, శింగనమల, గుంతకల్లు, అనంతపురం, రాప్తాడు ఎమ్మెల్యేలు జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, అనంత మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఏపిఐఐసి చైర్మన్ మెట్ట గోవిందరెడ్డి, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి, డా.యామినిబాల, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్ బాషా తదితర నాయకులు ఉన్నారు. ముఖ్యమంత్రి హెలీక్యాప్టర్‌లో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సభాప్రాంగనానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రికి గుమ్మడి కాయలతో దిష్టి తీసి హారతి ఇచ్చి మహిళలు హెలీ ప్యాడ్ నుంచి సభ ప్రాంగణం చేరు వరకు పూలు చల్లి కేరింతలతో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

# నార్పలలో సిఎం సభ గ్రాండ్ సక్సెస్

**మొదటి పేజి తరువాయి...** చేసిన హెలిప్యాడ్ వద్ద నుండి బస్సులో సభ వద్దకు వచ్చినప్పుడు మళ్లీ హెలిప్యాడ్ వద్దకు వెళ్లినప్పుడు నార్పల ప్రధాన వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా జనం, అభిమానులు నిలబడి సిఎం జగన్‌ను చూసేందుకు ఉత్సాహం చూపారు. సిఎం జగన్‌కు వీడ్కోలు పలుకుతూ చేతులెత్తి పెద్దఎత్తున అభివాదాలు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా మహిళలతో పాటు సామాన్య ప్రజలు సంతోషంతో వీడ్కోలు పలకడంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర వైసిపి నాయకులు ఆనందానికి గురయ్యారు. కాగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం 11.22 గంటలకు బహిరంగసభ వేదికపైకి వచ్చారు. కొద్దిసేపు జగనన్న వసతిదీవెన కింద లబ్దిదారులైన విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. మధ్యాహ్నం 12.15 గంటలకు సిఎం సభలో మాట్లాడడం ప్రారంభించి మధ్యాహ్నం 1 గంటకు పూర్తి చేశారు. సభ ముగిసిన తరువాత సభావేదిక వద్ద నుండి హెలిప్యాడ్ వద్దకు మధ్యాహ్నం 1.10 గంటలకు చేరుకున్నారు. 1.10 నుండి 3.20 గంటల వరకు నార్పలలోని హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులు, వైసిపి ద్వితీయశ్రేణి నాయకులు, అధికారులను కలుసుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడారు. హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య రావడంతో నార్పలలో 3.20 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రం 4.50 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. రోడ్డు మార్గాన సిఎం వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మేరుగ నాగార్జున, తదితరులు వెళ్లారు. పుట్టపర్తి విమానా శ్రయం నుండి ప్రత్యేక విమానంలో సిఎం గన్నవరం వెళ్లారు. పట్టపర్తి విమానాశ్రయంలో సిఎంకు సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు. ఇదే సమయంలో నార్పల సభలో శింగనమల నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అడిగిన పలు సమస్యలపై సిఎం జగన్ వరాలు గుప్పించారు. చాగల్లు బ్యారేజి కింద ముంపు బాధితులకు 168 కోట్లు, పుట్లూరు. యల్లనూరు మండలాల్లో చిత్రావతి నదిపై రెండు బ్రిడ్జిలు నిర్మించడానికి 11 కోట్లు, మిడ్‌పెన్నార్ రిజర్వాయర్ మరమ్మతులకు 3 కోట్లు మంజూరు చేయడంతో పాటు సిఎం తదితర వరాలను గుప్పించారు.

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం...ఘనంగా వీడ్కోలు

**మొదటి పేజి తరువాయి...** వెళ్ళారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, ఎంపిపి రమణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, ఇతర నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సాయంత్రం 04:50 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకోవడంతో అక్కడ శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమిలు ముఖ్య మంత్రికి వీడ్కోలు పలుకుతూ నంది విగ్రహాన్ని జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తొపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, పలువురు ప్రజా ప్రతినిదులు, వైకాపా ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో చంద్రబాబును నమ్మొద్దండి

**మొదటి పేజి తరువాయి...** తయారు కావాలి. ఒక్క సత్యనాదెండ్ల నాదెండ్ల కాదు, ప్రతి ఒక్కరూ సత్యనాదేండ్ల కావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల హర్ష ధ్వనుల మధ్య వెల్లడించారు. స్కూళ్లల్లో ఐఎఫ్‌పి ప్యానల్స్ పెడుతున్నాం, డిజిటల్ క్లాసురూముల ద్వారా పాఠాలు చెప్పబోతున్నాం, రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లతో ప్రైవేట్ స్కూల్స్ పోటీ పడాల్సి వస్తుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా ఇస్తున్నాం. వచ్చే జూన్ నెల నుంచి నాడు-నేడు మొదటి దఫా పూర్తి చేసుకున్న 15,750 స్కూళ్లలో 6వ తరగతి ఆపై చదువులకు సంబంధించి దాదాపు 30,230 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ లాక్ పా ్యనల్ ఏర్పాటు చేస్తున్నాం. డిజిటల్ బోధన వైపు ప్రభుత్వ స్కూళ్లు అన్ని అడుగులు వేస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లల్లో మొదటి సారి సబ్జెక్టు టీచర్స్‌ను తీసుకొచ్చిన ఘనత ఈ నాలుగేళ్ల పాలనలో కనిపిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో రోజుకో మేనూతో గోరు ముద్ద కనిపిస్తోంది. ప్రభుత్వ బడులన్నీ నాడు-నేడుతో రూపురేఖలు మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ స్కూళ్లు కూడా పిల్లలకు ట్యాబులు ఇవ్వక తప్పదు. వారు కూడా 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం రాక ముందు 2018,19లో ప్రభుత్వ స్కూళ్లల్లో 37 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే ఈ రోజు ఆ సంఖ్య 40 లక్షలు దాటుతోందని ప్రభుత్వ స్కూళ్లలో చదివించడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగిందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వివరించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన వివరించారు. ప్రపంచంలో లీడర్లుగా చేసేందుకే నేను కృషి చేస్తున్నా, మీ అందరికీ ఒక్కటే చెబుతున్నా నాలెడ్జి ఈజ్ ఏ పవర్ అంటారు. ఎడ్యుకేషన్ ఈజ్ ఏ నాలెడ్జ్ అన్నది గుర్తు పెట్టుకోవాలి, మీరు ఎదగాలి. మీ జగనన్న మీ గురించి ఆలోచన చేస్తోంది ప్రపంచంలో బ్రతకడానికి మాత్రమే కాదు ప్రపంచంలో మిమ్మల్ని లీడర్లుగా చేసేందుకు మీ అన్న ఆలోచన చేస్తున్నాడని ప్రతి విద్యార్థి తనకు తాను నిరూపించుకోవాలన్న నిశ్చయం ఉండాలన్నారు. మంచి డిగ్రీలు కూడా మీ చేతిలోకి అందుబాటులోకి వస్తే.. ఆ తర్వాత ప్రపంచం మీ చుట్టూ తిరుగుతుందని ఆ విషయాలు గుర్తించుకుని బాగా చదవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ సభలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, పోతుల సునీత, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్‌అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

